498) దేవగాంధారి

ప॥ నీయంత నీవే యెరిగి నిచ్చ నన్ను గాతుగాక ।మాయలలో బొరలేదిమ్మరివాడ నేను॥

చ॥ నీసరివాడనా నిన్ను దూరేవాడనా ।దాసుడనై కొలిచిన తనుధారిని।
వేసరించ నోపుదునా వెరపించగలనా।మాసినపాపాలలోని మైల సోకినాడను॥

చ॥ విన్నవించేవాడనా నీడుజోడువాడనా।అన్నిటా శరణుచొచ్చినట్టిజీవిని।
యెన్నిటి కుత్తరమిచ్చే యేపని సేసి మెప్పించే।మున్నిటికర్మములకు ముంగిట నున్నాడను॥

***



***

చ॥ యెదురాడెవాడనా యెలయించేవాడనా।సదరాన నీకు మొక్కేజంతువ నేను।
ఇదివో శ్రీవేంకటేశ యెరుక నీ వొసగగా।పొదిగి నీమహిమలు పొగడుచున్నాడను॥